షణ్ముఖి
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Yuesday 7 january 2025 PAGES : 8 PRICE : 5/-

# కుప్పం.. ఇక స్వర్ణం


- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- స్వర్ణ కుప్పం విజన్-2029 ఆవిష్కరణ..
- "అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం
- విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు
- ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు
- ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు.




**కుప్పం**

"రాబోయే రోజుల్లో కుప్పంను ఎలా అభివృద్ధి చేస్తామో ప్రణాళికలు రచించాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ద్రవిడ యూనివర్సిటీలో 'స్వర్ణ కుప్పం-విజన్ 2029' డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ పారిశ్రామికవేత్త ఉండాల నేది తన విజన్ అని చెప్పారు. ఏటా ఎలాంటి పనులు చేపట్టాలం దానిపై ఆలోచన చేశాం. కుప్పానికి పెట్టుబడులు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తాం. జీవితం ఎవరికీ జాక్‌పాట్ కాదు. ఒకసారి అవకాశం వస్తుంది.. దాన్ని సద్వినియోగం చేసుకోకపోతే వైకుంఠపాళి తరహా పరిస్థితే ఎదురవుతుంది. రాజకీయం, వ్యాపారం సహా అన్ని రంగాలకూ ఇది వర్తిస్తుంది. ఈసారి నియోజకవర్గాల వారీగా విజన్ తయారు చేస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆకాంక్షలను ఎప్పటికప్పుడు నెరవేర్చగలిగితే.. అలాంటి నేతలు శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉంటారు. తెదేపా ఆవిర్భావం తర్వాత కుప్పంలో తెదేపా తప్ప వేరే పార్టీ జెండా ఎగరలేదు. పోటీ చేసిన అన్ని సార్లూ ప్రజలు గెలిపించారు. కుప్పం ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదాలు. విజన్ డాక్యుమెంట్ విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రతి ఇంటిలోనూ దీనిపై చర్చ జరగాలి. ఉద్యోగాలు చేయడమే కాకుండా ఇవ్వాలనే ఆలోచన యువతలో ఉండాలి" అని చంద్రబాబు అన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రం వెనుకబడిందని..

- మిగతా3లో




## ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ..

- దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు
- బాంబ్ పేల్చిన ఐసీఎంఆర్
- హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉంది
- శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉంది
- వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి




## గత ప్రభుత్వం రైతులను విస్మరించింది

- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారు: నాదెండ్ల
- రైతులకు సరిగా ధాన్యం డబ్బులు ఇవ్వలేదని విమర్శలు
- కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాల్లో సంక్రాంతి తీసుకొచ్చిందని వెల్లడి
- ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**విజయవాడ**

గత ప్రభుత్వం రైతులను విస్మరించింది అంటూ రాష్ట్ర పౌరసంఘరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోషల్ మీడియాలో స్పందించారు. వైసీపీ వాళ్లు రైతులకి ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గణాంకాలే చెబుతున్నాయని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం రైతుల కుటుంబాల్లో సంక్రాంతి తీసుకువచ్చిందని తెలిపారు.

- మిగతా3లో




## డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

- మళ్లీ నిర్వహించేది ఎప్పుడో తెలుసా..?
- షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా
- తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది
- చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది



## విడాకులు ఉండవు..

### పొత్తుపై తేల్చేసిన లోకేష్

- కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారు
- కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవు
- ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోంది
- రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుంది
- గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడింది

## ఆ పథకానికి కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం


- కుప్పంలో 53,314 విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయి
- సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడి
- ప్రతీ ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారు.
- ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోంది
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కుప్పంలో 53,314 విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ

- మిగతా3లో



## ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు

- ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఈసీ
- 2,10,81,814 మంది పురుష ఓటర్లు
- 2,02,88,549 మంది మహిళా ఓటర్లు
- రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు

**విజయవాడ**

ఏపీలో సవరించిన తుది ఓటర్ల జాబితాను ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం 2025 జనవరి 1వ తేదీ నాటికి ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,10,81,814 మంది పురుష ఓటర్లు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే 66,690 మంది సర్వీస్ ఓటర్లు, 3400 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని

- మిగతా3లో

## పేషీల్లో టెన్షన్.. టెన్షన్

### ఏపీలో మంత్రుల పేషీల్లో చేతివాటం!

### బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు సిబ్బంది

### అత్యంత రహస్యంగా నివేదిక తెప్పించుకున్న మంత్రి లోకేష్

**అమరావతి**

కూటమి ప్రభుత్వంలోని పలువురి మంత్రుల వద్ద పని చేస్తున్న సిబ్బంది గతంలో ఎప్పుడూ లేనివిధంగా బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం మంత్రులను కలిసేందుకు పేషీలకు వచ్చే వారి నుంచి అక్కడ పని చేస్తున్న సిబ్బంది బహిరంగంగానే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంకొందరైతే మంత్రులను కలువాలంటే అందుకు అదనంగా కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. ఈ విషయాలు మంత్రులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో వారి వసూళ్లకు నేరుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కన్పిస్తోంది. మంత్రుల పేషీల్లో పని చేస్తున్న కొందరు ఉద్యోగుల వ్యవహారం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, నేరుగా ఆయా మంత్రులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని కొందరు టీడీపీ నేతలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో ఆయన ఇంటలిజెన్స్ వర్గాలను రంగంలోకి దింపి ఏ మంత్రుల పేషీల్లో అవినీతి ఎక్కువ జరుగుతోందనే విషయాన్ని రహస్యంగా నివేదిక తెప్పించుకున్నట్లు ప్రభుత్వంలో పెద్ద ఎత్తున చర్చ

- మిగతా3లో





## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం

- రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన
- చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు
- కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు"
- ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా?

# గత ప్రభుత్వం రైతులను విస్మరించింది

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "జనవరి 5వ తేదీ నాటికి ఖరీఫ్ సీజన్లో 4,15,066 మంది రైతుల నుంచి 27,00,00 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశాము. బాధ్యతలు విస్మరించిన గత ప్రభుత్వం నాటి ఖరీఫ్ లో 2,12,431 మంది నుంచే ధాన్యం తీసుకొంది. మా ప్రభుత్వం ధాన్యం సేకరణ చేయడమే కాదు 24 గంటల లోపు రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తోంది. రూ.6,083.69 కోట్లు చెల్లింపులు చేశాం" అని నాదెండ్ల వివరించారు.

### ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను



ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విడాకులు ఉండవు.. పొత్తుపై తేల్చేసిన లోకేష్

**భీమవరం :** కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు.

అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు.

ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు.

గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజుకూ తెలుగుదేశం పార్టీ అన్ కండిషనల్‌గా కొనసాగుతొందన్నారు. అయితే మనం ఏమి అడిగినా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని వివరించారు. ఎక్కడైతే పవన్ అన్నపై దాడి చేశారో.. అక్కడే తనపై దాడి చేశారన్నారు. ఆ క్రమంలో నిలబడ్డాం కానీ.. భయపడలేదని ఆయన స్పష్టం చేశారు.

ఎస్ఐ వచ్చి రాత్రికి రాత్రి 52 మందిని రాజమండ్రి జైలుకు పంపించాడన్నారు. 151 స్థానాలు గెలిచిన పార్టీకి 11 స్థానాలను మాత్రమే ప్రజలు ఇచ్చారంటే.. మనం ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉందని కూటమిలోని పార్టీల కేడర్‌కు సూచించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఫించన్ అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం కోసం.. దేశ కోసం.. మనం పని చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి డెవలప్డ్ కంట్రీ గా నిలబడాలనేది ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల అని మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు.

మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నాం

రాబోయే మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పదివేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని చెప్పారు. ప్రపంచానికి టాటా బ్రాండ్‌ను పరిచయం చేసిన వ్యక్తి రతన్ టాటా అన్నారు. విలువలతో కూడిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని తెలిపారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్ దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్న వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు. హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ.25 కోట్లు, హుద్ హుద్ తుపాను సమయంలో మూడు కోట్లు విరాళం ఇచ్చిన వ్యక్తి రతన్ టాటా అని గుర్తుచేశారు. భీమవరంలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. పెదఅయినంలో రతన్‌టాటా కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫైర్ బ్యాండ్ అని మంత్రి నారా లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు.

ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఉండి నియోజకవర్గ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. విద్యార్థులను చూస్తుంటే తన కాలేజ్ రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్నది తన మిత్రులు, బంధువులు అనే చెప్పారు. టీడీపీకి ఉండి నియోజకవర్గం కంచుకోట అన్నారు. ఆర్ఆర్ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్ అండ్ రెబల్ అని కొనియాడారు. ఏ పోలీసులయితే ఆయనను కొట్టారో వారికి సొంత నిధులతో వాహనాలు కొనిచ్చారని చెప్పారు.

ఏపీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని... ప్రతీనెల రూ. 4 వేల కోట్లతో ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విద్యార్థులు ఒక అవకాశంగా మలుచుకోవాలని చెప్పారు. విద్యాశాఖ చాలా కష్టమైన శాఖ అని తెలిపారు. కష్టమైన శాఖలను ఎంచుకోవడం తనకు ఇష్టమన్నారు. కష్టకాలంలో మనతో నిలబడిన వారితో కలిసి వెళ్లాలని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలను మార్చాలని భావిస్తున్నామని అన్నారు. పాఠ్య పుస్తకాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు లేవు అని చెప్పారు. పార్టీల రంగులు లేవు, తమకు ఆ పిచ్చి లేదని అన్నారు. చట్టాల్లో కాదు..మార్పు రావాల్సింది అవగావన పెంచుకోవడంలో రావాలని అన్నారు. ఆడ, మగ విషయాల్లో సమానత్వం రావాలని చెప్పారు. పాఠ్యాంశాల్లో ఆ అంశాలు ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ వద్దు క్యాంపెయిన్ రూపొందించామని తెలిపారు. విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో.. డోంట్ బీ ముఖేష్ అంటూ మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

రతన్ టాటా మానవతావాది అని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తెలిపారు. లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన మహా పారిశ్రామిక వేత్త అని చెప్పారు. సంక్రాంతి పండుగలోపు రతన్ టాటా విగ్రహావిష్కరణ చేయాలని భావించామన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం రతన్ టాటాది అని చెప్పారు. గ్రామాల అభివృద్ధిలో స్థానికుల సహకారం అవసరమని ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అన్నారు.

రతన్ టాటా ప్రపంచ పారిశ్రామిక వేత్తల్లో దేశభక్తి, ప్రజాసేవే ధ్యేయంగా ఎదిగిన వ్యక్తి అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసించారు. వ్యాపారం అంటే డబ్బు సంపాదించడమే కాదని చాటిచెప్పిన వ్యక్తి అని కొనియాడారు. అందుకే ఆయన ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన పేరు కనిపించదన్నారు. భారత దేశానికి వ్యతిరేకంగా ఏ దేశం మాట్లాడినా, దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ దేశానికైనా తన ఉత్పత్తులు ఆపేసిన వ్యక్తి రతన్ టాటా అని తెలిపారు. ఆయన చనిపోయినప్పుడు సాధారణ ప్రజలు కంటతడిపెట్టారని అన్నారు. ఆయన విగ్రహం ఆవిష్కరణకు ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తనకు భరోసా ఇచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఉద్ఘాటించారు. తాను గెలవాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు ఖచ్చితంగా చెప్పిన వ్యక్తులు చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు అని తెలిపారు. సీఎం చంద్రబాబు రాజకీయంగా గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనకు నచ్చకపోవచ్చు అని చెప్పారు. కాని అభివృద్ధి విషయంలో, సమన్వయం విషయంలో ఆయనకు ఎవరూ తక్కువ కాదని స్పష్టం చేశారు. మన మధ్య సమన్వయం దెబ్బతింటే, పార్టీల పరంగా మనకన్నా ప్రజలు ఎక్కువగా నష్టపోతారని అన్నారు. సమన్వయం దెబ్బతింటే మళ్లీ సైకో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

# సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్...

**విశాఖపట్టణం :** మూడు పార్టీల ముఖ్యనేతలు. మరోసారి ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారు. ఆరు నెలల కింద ఎన్నికలప్పుడు విజయవాడలో రోడ్ షో చేసిన ఆ నేతలు..ఇప్పుడు మళ్లీ సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్‌లో ఆకట్టుకోబోతున్నారు. ఆ అద్భుత సన్నివేశం కోసం మూడు పార్టీల నేతల క్యాడర్ వెయిట్ చేస్తున్నారు. మరోసారి ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదిక మీద కనిపించబోతున్నారు. ఒకే ఫ్రేమ్‌లో వాళ్ల అభిమానుల్లో, పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపబోతున్నారు. ఇంతకీ ఆ ముగ్గురు ఎవరంటే ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం సమ్‌థింగ్ స్పెషలే. ముఖ్యంగా ఏపీ ఎన్నికల సమయంలో పవన్, మోదీ డిస్కషన్.. వీడియోస్, ఫొటోస్ ఎంతగా వైరల్‌గా మారాయో తెలియంది కాదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిసి రోడ్ షో చేసిన ఈ ముగ్గురు నేతలు..ఇప్పుడు మరోసారి ఒకే డయాస్ మీద అట్రాక్ట్ చేయబోతున్నారు.ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారైంది. షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన కోసం వస్తున్న ప్రధాని మోదీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌తో కలసి రోడ్‌షో చేయబోతున్నారు. అయితే ఏపీ ఎలక్షన్స్‌కు ముందు ఈ ముగ్గురు లీడర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పబ్లిక్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో కూటమి బంపర్ విక్టరీ సాధించింది.కూటమి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ఏపీకి వచ్చిన ప్రధాని..ఆ తర్వాత ఈ ఏడాదిలో మొదటిసారి విశాఖకు రానున్నారు. భారీ విజయం దక్కించుకున్న కూటమి నేతలు చేయబోయే ర్యాలీపై ఇప్పుడు క్యాడర్‌లో ఎంతో ఆసక్తి ఏర్పడింది. అందుకు తగ్గట్లుగానే జనవరి 8న నిర్వహించే మోదీ, బాబు, పవన్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. విజయోత్సవ ర్యాలీలాగా జరిపేలా సన్నాహాలు చేస్తున్నారు.ప్రధాని 8న మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. ఔఖఅ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు.ఆర్నెళ్ల పాలనలో సాధించిన విజయాలపై వివరించేందుకు రెడీ అవుతున్నారు కూటమి నేతలు. సభకు లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఆశీల్‌మెట్టలో గల సంపత్ వినాయక్ ఆలయం నుంచి సభా ప్రాంగణం వరకూ ఓపెన్‌టాప్ వాహనంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రోడ్‌షోలో పాల్గొంటారు.ప్రధాని టూర్‌ను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది ఏపీ సర్కార్. ముగ్గురు మంత్రులతో పర్యవేక్షణ కమిటీని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం. జన సమీకరణ బాధ్యతను స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలకు అప్పగించారు. అయితే రోడ్ షోలో ముగ్గురు నేతలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతుండటంతో..కూటమి పార్టీల క్యాడర్‌లో జోష్ కనిపిస్తోంది. అటు బీజేపీ క్యాడర్, లీడర్లు కూడా మోదీ టూర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అటు పవన్ ఫ్యాన్స్ కూడా తమ నేత రాక కోసం వెయిట్ చేస్తున్నారు. కూటమి రథసారధిగా చంద్రబాబు ఇచ్చే స్పీచ్‌పై వైజాగ్ ప్రజల్లోకి ఆసక్తికర చర్చ జరుగుతోంది. అటు ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని.. స్టీల్ ప్లాంట్‌పై ఏదైనా ప్రకటన చేస్తారని భావిస్తున్నారు ప్రజలు. చూడాలి మరి మోదీ టూర్‌ను కూటమి నేతలు రేంజ్‌లో సక్సెస్ చేయబోతున్నారో.

### పిన్ టూ పిన్ ప్రోగ్రామ్ ఇదే

ఏపీలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈనెల 8న విశాఖ రానున్నారు. ఏపీ సీఎం గా చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. అటు తరువాత ఏపీకి రావడం ఇదే తొలిసారి. ఏపీలో ప్రధాని పర్యటనకు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారు అయ్యింది. లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు మోదీ. అలాగే నగరంలో రోడ్ షో కూడా ప్లాన్ చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరగనుంది. ఏపీకి సంబంధించి ప్రధాని మోదీ కీలక ప్రకటనలు చేస్తారని అంచనాలు ఉన్నాయి. సాయంత్రం 4:15 గంటలకు విశాఖలోని ఐఎన్ఎస్ డేగాలో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి రాష్ట్ర గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. ఈ సందర్భంగా నేవీ నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిస్తారు. అటు తరువాత అక్కడ నుంచి రోడ్ షో బహిరంగ సభ వేదికకు చేరుకోనున్నారు ప్రధాని మోదీ. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇన్చార్జిగా మంత్రి నారా లోకేష్ వ్యవహరించనున్నారు.నగరంలోని ప్రధాన జంక్షన్ లను కలుపుతూ మోడీ పర్యటన కొనసాగనుంది. తాటి చెట్ల పాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్త ఐలాండ్ మీదుగా.. ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకు.. రోడ్డు షోలో పాల్గొంటారు ప్రధాని మోదీ. ఓపెన్ టాప్ వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ సాగుతారు. త్రీ టౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి చేరుకుంటారు.కాగా ఈ రోడ్డు షోకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఓపెన్ టాప్ వాహనంపై ప్రధాని మోదీ తో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సైతం పాల్గొనే అవకాశం ఉంది. సాయంత్రం 5:30 నుంచి 6:30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలోనే ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. సాయంత్రం 6:30 గంటలకు సభ ముగిసిన తరువాత రోడ్డు మార్గాన ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. కాగా ఇది పూర్తి అధికారిక పర్యటన.

## ఆ పథకానికి కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారి అని అన్నారు. పైలట్ ప్రాజెక్టు సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గాన్ని ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ (ఇంటిపై) ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చన్నారు. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతీ ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తుచేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబు నాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

కాగా.. కుప్పంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (సోమవారం) పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూర్యఘర్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. సొంత నియోజకవర్గంలో కుప్పంలో ప్రయోగాత్మకంగా సూర్యఘర్‌ను లాంఛనంగా ప్రారంభించారు సీఎం. కుప్పం నియోజకవర్గంలో విద్యుత్తు కనెక్షన్లు కలిగిన 50వేల గృహాలకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం అమల్లోకి వస్తే విద్యుదుత్పత్తి సంస్థలపై ఆధారపడకుండా స్వయం విద్యుత్ కేంద్రాలుగా ఇంటి పైకప్పును మార్చుకునే కొత్త సౌరవిద్యుదుత్పత్తి విప్లవం అమలులోనికి రానున్నదని అధికారులు చెబుతున్నారు. పీఎం సూర్యఘర్‌లో చేరి కిలో వాట్ నుంచి రెండు కిలోవాట్‌ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంలో కూడిన ప్యానళ్లను ఏర్పాటు చేస్తే.. రూ.18000 దాకా సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. 2 నుంచి 3 కిలోవాట్‌ల ప్యానళ్లకైతే రూ.30వేల దాకా సబ్సిడీ వస్తుంది. ఇక, 3 కిలోవాట్లు దాటితే రూ.78వేల సబ్సిడీ వస్తుంది. పీఎం సూర్యఘర్ పథకాన్ని పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.

## కుప్పం.. ఇక స్వర్ణం..




-మొదటిపేజీ తరువాయి

అప్పుల కుప్పగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబుఅన్నారు. కష్టపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. హైదరాబాద్‌లో నాడు తాను చేసిన అభివద్ధి ఫలాలే ఇప్పుడు వస్తున్నాయని చెప్పారు. 2014-19 మధ్య ఏపీని అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పారు. "అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు.

ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువ. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు చాలా స్పష్టంగా ఐదేళ్లకు నిర్దిష్టమైన ప్రణాళికలు రచించి దేశంలో ఎక్కడా జరగనంత అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్‌లో చేశాం. ఆ తర్వాత వచ్చిన వైసీపీ వల్ల నాలుగు శాతం అభివృద్ధి తగ్గిపోయింది. విజన్-2029కు సంబంధించి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తామనే దానిపై నిర్దిష్టమైన టార్గెట్లు పెట్టుకున్నాం. నేను ఏదైనా లక్ష్యం పెట్టుకుంటే సాధించే వరకూ ఎక్కడా వెనకాడను. ఆంధ్రప్రదేశ్ స్వర్ణ కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఏ విధంగా చేయాలనే దానిపైనా విజన్ చేశాం. పేదవాళ్లు అనుకున్నంత ప్రగతిని సాధించలేకపోయారు. అందుకే ఈ కొత్త విజన్ పెట్టుకున్నామని" చెప్పారు.

## ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. ఇక రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ఏపీ ఎన్నికల సంఘం ప్రకటించింది. ముసాయిదా జాబితాపై అదే ఏడాది నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. వచ్చిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి సవరించిన తుది ఓటర్ల జాబితాను ఇవాళ ప్రకటించింది.

## పేషీల్లో టెన్షన్.. టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

జరుగుతోంది. ఇందులో భాగంగానే వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత పేషీల్లో మితిమీరిన ఆరోపణలు రావడంతో ఇప్పటికే హోం మంత్రి అనిత ప్రైవేట్ పీఏను తొలగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో తప్పని పరిస్థితుల్లో హోం మంత్రి తన ప్రైవేట్ పీఎను తొలగించాల్సి వచ్చింది. ముమ్ముందు నేరుగా లోకేష్ జోక్యం చేసుకొని అవినీతికి పాల్పడే సిబ్బందిపై వేటు వేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతోఏపీ సెక్రటేరియట్ మంత్రుల పేషీల్లో టెన్షన్ మొదలైంది.?మంత్రుల వ్యక్తిగత సిబ్బందిపై ఇంటలిజెన్స్ నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షల్ లో కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మంత్రుల పనితీరుపై పోగ్రెస్ కార్డ్ తయారు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు. ప్రోగ్రెస్ కార్డు ఆధారంగా భవిష్యత్తులో మంత్రులను కొనసాగించాలా లేదా పని తీరు సరిగా లేని వారిని తొలగించాలా అనే విషయమై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే సీఎం చంద్రబాబు కొందరు మంత్రులను ప్రత్యేకంగా పిలిపించుకొని పనితీరు మెరుగుపరుచుకోవాలని లేదంటే వేటు తప్పదని ఇటీవల ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ఓ మంత్రిని, రాయసీమ జిల్లాలకు చెందిన ఓ మంత్రిని, గుంటూరు జిల్లాకు చెందిన ఓ మంత్రిని హెచ్చరించినట్లు సమాచారం. ఒక వైపు సిబ్బంది అవినీతి, మరో వైపు మంత్రుల పనితీరు సరిగా లేనివారిపై ఎప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటారోననే భయం కొందరి మంత్రుల్లో కొట్టుమిట్టాడుతోంది. అయితే పనులపై పేషీలకు వచ్చే ప్రజలను మర్యాద ఇచ్చి న్యాయం చేసేలా చర్యలు తీసుకోని ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా నడుచుకోవాలని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నా కొందరు ఆయన మాటను ఖాతరు చేయడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 07.01.25
మంగళవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 9న టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న గుంటక

## ఆయనతో పాటు 8 నుంచి 11 మంది కౌన్సిలర్లకు టీడీపీ తీర్థం ?

## టీడీపీకి పెరగనున్న బలం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం , జనవరి 6)**

గత రెండు నెలలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి వారం రోజుల క్రితం తాను వైసీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం మార్కాపురం రీడింగ్ రూం వద్ద షణ్ముఖ వెలుగు ప్రతినిధి ఆయనతో కాసేపు పార్టీ మార్పు చర్చించారు. ఈ సందర్భంగా గుంటక మాట్లాడుతూ తాను ఈ నెల 9వ తేదీన తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. 9వ తేదీన ఉదయం స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలోచిస్తున్నానన్నారు. తాను టీడీపీలో చేరుతున్న సమయంలో తాను ఎలాంటి పదవులు ఆశించడం లేదన్నారు. ఈ విషయం పై తాను కూడా ఇప్పటి వరకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో చర్చించలేదన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మనస్ఫూర్తిగా తనను పార్టీలోకి ఆహ్వానించారన్నారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని తాను మన్నించి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తనతో పాటు 8 నుంచి 11 మంది కౌన్సిలర్లు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారని తెలిపారు. అయితే సోమవారం సాయంత్రం అనూహ్యంగా వైసీపీ పార్టీ నుంచి ముగ్గురు కౌన్సిలర్లు కస్సెట్టి నగేష్ కుమార్, కరిముస్సీసా, షేక్ నాసర్ వలిలు



వైసీపీపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అయితే వీరందరూ 9న గుంటక సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరే క్రమంలో వీరు కూడా పార్టీ మారేందుకు ముందుగానే ఆ పార్టీకి రాజీనామా చేశారనే ప్రచారం జోరందుకుంది. మరి ఏం జరుగుతందో తెలియాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.....!

# ఎస్సీ ఉప కులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలు అందించాలి

## ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జనవరి 6)**

ఎస్సి ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్ధిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సి ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటలో భాగంగా ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాకు సంబంధించి ఎస్సీల లోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ చైర్మన్ కు వివరిస్తూ, (తరువాయి 4లో...)



# కంభం ఏఎంసి ఛైర్మన్ రేసులో అనీస్ అహమ్మద్ (అన్న)

- కలిసి రానున్న సామాజిక సమీకరణలు
- ఆశావహుల్లో ముందు వరుసలో అనీస్
- పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నేతగా అనీస్ పేరు
- గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాలతో విస్తృత సంబంధాలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 6)**

కంభంలో ఇప్పటివరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి ముస్లిం మైనారిటీలకు ఇవ్వలేదు. ఈ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు అవకాశం కల్పించాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి పోటీ తీవ్రంగా మారింది. చైర్మన్ పదవి కోసం పలువురు ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. కాగా, చైర్మన్ ఆశావహుల్లో ముందు వరుసలో సయ్యద్.అనీస్ పేరు వినబడుతోంది. తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిమ్ మైనారిటీల ప్రధాన కార్యదర్శిగా ఉంటూ. సీనియర్ నాయకుడుగా, గతంలో రెండు సార్లు ఎంపిటిసిగా పనిచేసిన అనుభవం, పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన నిబద్ధ కార్యకర్తగా అనీస్ కు మంచి గుర్తింపు ఉంది. ఎన్నో ఏండ్లుగా పార్టీలో కొనసాగు తూ.. మూడు మండలాల పరిధిలో ప్రజలు, వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకంతో విస్తృత సంబంధాలు కలిగిన సయ్యద్.అనీస్ అహమ్మద్ కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రేసులో ముందు వరుసలో నిలుస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో అనీస్ ప్రస్థానం కార్య కర్తగా మొదలై, నాయకుడిగా ఎదిగి, పార్టీకి విశేష సేవలు అంది స్తున్నా రు.గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ, పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ. తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపి, అధికారం దరిదాపుల్లో లేని సమయంలో పార్టీనే నమ్ముకుని సేవలందించారు. అనీస్ ఆనాటి అధికార పార్టీ వైఎస్సార్ సీపీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తూ ప్రస్తుతం తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనారిటీ కార్యదర్శి గా సేవలందిస్తున్న అనీస్, తనకు పార్టీలో ఉన్న విస్తృత అనుభవం పరిజ్ఞానం నేపథ్యంలో కంభం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం.చైర్మన్ పదవి రేసులో అనీస్ అభ్యర్థిత్వం ముందు వరుసలో ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీకి, ప్రజలకు సేవలందిస్తున్న అనీస్ కి చైర్మన్ పదవి దాదాపుగా ఖరారు అయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేసులో ఉన్న వారిలో అనీస్ అభ్యర్థిత్వం అందరికంటే ముందున్నట్టుగా పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతుల్లేని రెస్టారెంట్లు

## కల్తీ ఆహారం పై నామమాత్రంగా తనిఖీలు

## ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 6)**

పట్టణంలో రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి అనుమతులు లేని దుకాణాలు. పానీ పూరి అల్పాహారం, చికెన్ పకోడీ, ఫాస్ట్ ఫుడ్, బిర్యానీ పాయింట్లు లకు సంబంధించి ఒక్కరికి కూడా (తరువాయి 4లో...)



# పీఎం సూర్యఘర్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా కుప్పం

## పైలట్ ప్రాజెక్ట్‌గా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం

## పీఎం సూర్యఘర్‌తో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం

## త్వరలోనే కొండపి నియోజకవర్గంలో మరో సోలార్ గ్రామం

## పేదలకు లబ్ధి జరిగే సూర్యఘర్ పథకాన్నీ వెనక్కి పంపిన జగన్ సర్కార్

## విద్యుత్ ఛార్జీలు తగ్గించే అవకాశం ఉన్నా ప్రజల రక్తం తాగిన వైసీపీ

## విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జనవరి 6)**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రెస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం పూర్తి స్థాయి సోలరైజేషన్‌కు శంఖుస్థాపన చేశారు. దీనిపై ట్విట్టర్ 4



# ఎస్సీ వర్గీకరణపై దద్దరిల్లిన కలెక్టరేట్

## కొన్ని గంటల పాటు పోలీసుల వలయంలో కలెక్టరేట్

## ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణకు

## ఏకసభ్య కమిషన్ రాకతో ఉద్రిక్త పరిస్థితి

## రెండుగా విడిపోయి వాగ్వాదానికి దిగిన దళితులు

## ప్రతి ఒక్కరినీ పరిశీలించి కలెక్టరేట్లోకి పంపిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**

ఒంగోలు కలెక్టరేట్ భవనం కొన్ని గంటల పాటు పోలీసుల వలయంలో చిక్కుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏక సభ్య కమిషన్ సభ్యులు రాజీవ్ రంజాన్ మిత్ర ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఒంగోలులోని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉన్నారు. ఈ నేపథ్యంలో మాల, మాదిగలు రెండుగా విడిపోయి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. దీంతో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటిలిజెంట్ వర్గాల సమాచారం మేరకు పోలీసులు భారీ ఎత్తున కలెక్టరేట్ ను చుట్టుముట్టారు. మాల సామాజిక వర్గం వారు దళితులంతా ఐక్యంగా ఉంటారని, తమ మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టద్దని, ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్తుండగా, మాదిగ సామాజిక వర్గం వారు మాత్రం తమకు రిజర్వేషన్లు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వర్గీకరణ మాత్రమే తమ కులాలు అభివృద్ధి చెందుతాయని, తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, అందుకే దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొంటున్నారు. మాదిగలు కలెక్టరేట్‌లోని మీకోసం భవనం వద్ద ఉండగా మాల ఉద్యోగుల సంఘాల నాయకులు ఒక్కసారిగా మీకోసం భవన్ వద్దకు దూసుకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా మాలల ఉద్యోగులు వర్గీకరణ ఆపాలని, (తరువాయి 4లో...)



# ఎస్సీ ఉప కులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలు అందించాలి





**ఖచ్చితమైన గణాంకాలు అందించాలి** పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండ లాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివరించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97,448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242 మరియు స్త్రీలు 3,90,619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551 మరియు స్త్రీలు 1,70,395 ఉన్నారన్నారు. ఎస్.సి అక్షరాస్యత శాతం మొత్తం 59.75% కాగా, అందులో పురుషుల శాతం 69.50% మరియు స్త్రీల శాతం 49.86% గా ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమీషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్.సి లోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాల కులములో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు రాజకీయంగా మునిసిపాలిటీలలో మాల కులములో 23 మంది, మాదిగ కులములో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయితీలలో మాల కులములో 1,386 మంది, మాదిగ కులములో 1,867 మంది, ఇతర



ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమీషన్ కు వివరించారు. అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్ ను ఏర్పాటు చేసిందని, జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖలలో పనిచేస్తున్న ఎస్సి ఉద్యోగల వివరాలను, క్యాడర్, ఉపకులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిద్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని అధికారులను కోరారు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీ సమాచారాన్ని డిఈఓ, డిఆర్డిఏ, మున్సిపాలిటీ, పరిశ్రమలు, హౌసింగ్ తదితర శాఖల అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారులు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, సోషల్



వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు. మొత్తం 355 అర్జీలు రావడం జరిగింది. పలువురు కుల సంఘాల నేతలు, ప్రజలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు.

# పీఎం సూర్యఘర్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా కుప్పం

వేదికగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పందించారు. కుప్పంలో 53,314 వినియోగదారుల విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంను పైలట్ ప్రాజెక్టు ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చన్నారు. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తుచేశారు. ఒక వైపు విద్యుత్ చార్జీల పెంచుతూ ప్రజల రక్తం తాగారని విమర్శించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబు నాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు విద్యుత్ బిల్లుల భారాన్ని పీఎం సూర్యఘర్ పథకం వినియోగించుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ముందుగా సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి ఎస్సీ నియోజకవర్గంలోని తూర్పు నాయుడు పాళాన్ని సోలార్ గ్రామంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయబోతున్నామని వెల్లడించారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలోని మరో రిజర్వ్ నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి శ్రీశైలం వెళ్లే దారిలో ఉన్న ఎస్టీ గ్రామాలకు, తండాలకు, రిజర్వ్ జోన్ వంటి ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సౌరవిద్యుత్ ను పరిచయం చేస్తామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఎస్సీ, ఎస్టీ ఇళ్లకు రాబోయే ఐదేళ్లలో పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్లను అమర్చుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ పథకాల ద్వారా అన్ని వర్గాల వినియోగదారులకు అదనపు రాబడే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై దద్దరిల్లిన కలెక్టరేట్

మాదిగ సంఘం నాయకులు వర్గీకరణ చేయాలని నినాదాలతో మాటలు యుద్ధం సాగింది. పరిస్థితిని గమనించిన పోలీసులు ఇరువర్గాలతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ ఉద్యోగులను సైతం ఐడి కార్డులను చూసి మరి లోపలికి పంపారు. అభిప్రాయ సేకరణకు వచ్చిన దళిత వర్గాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి కలెక్టరేట్లోకి పంపారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులను దారిలోకి తెచ్చారు.













# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతుల్లేని రెస్టారెంట్లు

అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. వారికి ఇష్టం వచ్చినట్లు ఆహార పదార్థాలు తయారుచేసి విక్రయిస్తుండటంతో ప్రజారోగ్యం అపాయంలో పడుతుంది. రుచికోసం టేస్టింగ్ సాల్టులు, ఆకర్షించడానికి రసాయానాలతో కూడిన కల్తీ రంగులు కలిపి విక్రయిస్తుంటారు. అంతేగాక పలు రెస్టారెంట్లలో నాలుగైదు రోజులు ఫ్రిజ్లో దాచి ఉంచిన చికెన్‌ను బిర్యానీ ప్రియులకు వేడివేడిగా వడ్డిస్తూ ఉంటారు. రోడ్డు వెంట ఉన్న కొన్ని దుకాణాలు నాణ్యతలేని ఆహార పదార్థాలతో తక్కువ రేట్లకు బిర్యానీని అందిస్తూ ఉన్నారు. ఇటీవల ఒక వ్యక్తి పట్టణంలో చికెన్ పకోడీ తినగా అర్ధరాత్రి నుంచి వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడి హాస్పిటల్ పాలయ్యారు. ఏది ఏమైనా ఆహార భద్రతా తనిఖీలు చేసి భోజన ప్రియుల ఆరోగ్యాలు కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.



**కల్తీకి కారణాలు :** హెూటల్‌లో ప్రధానంగా కల్తీకి మరగబెట్టిన నూనెను వాడటమే ప్రధాన కారణం. మాంసాహారంలో సింథటిక్ రంగులు చైనీస్ సాల్ట్ వాడటం. కారం కూడా నాణ్యమైనది లేకపోతే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు ఎక్కువ.

**ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడకంతో ప్రజల ప్రాణాలకు ముప్పు :** పట్టణంలో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌ను కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్ వారు ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లేబుల్స్ తయారు చేసి వాటర్ బాటిల్స్‌ను వాటిని మార్కెటింగ్ చేస్తున్నారు. కొబ్బరి బొండం నీళ్లకు వాడుతున్నారు. వాటర్ బాటిల్స్ నింపేటప్పుడు, వాటర్ ప్యాకెట్స్ నింపేటప్పుడు తయారీదారులు ఏ మేరకు జాగ్రత్తలు తీసుకుంటారన్నది సందేహమే. వ్యాపార కోణంలో ఏ నీటిని పడితే ఆ నీటిని ప్యాకింగ్ చేసి అమె అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సహజముగా బయటకు వెళ్ళేటప్పుడు వెంట నీళ్లు తీసుకు వెళ్ళడానికి ప్లాస్టిక్ బాటిల్ని ఉపయోగిస్తుంటారు. అయితే ఎండ వేడి, సూర్య రశ్మి వాటర్ బాటిల్స్‌కి నేరుగా తగలడం వల్ల ప్లాస్టిక్ లోని హానికార అవశేషాలు కరిగి నీటిలోకి విడుదలవుతాయని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఇది క్రమంగా క్యాన్సర్ కు కారణమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంతేగాక రొమ్ము క్యాన్సర్, పెద్ద పేగు క్యాన్సర్ వంటి వివిధ రకాల అనారోగ్యాలకు బారిన పడుతుంటారు. ప్లాస్టిక్ బాటిల్స్ లోని రసానాలు విష పదార్థాలు రోగనిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపి మనిషి పై వివిధ రకాల ఇన్ఫెక్షన్లు రావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వినియోగదారాన్ని ఆకట్టుకోవడానికి ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీళ్లు నింపి తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇటువంటి వాటర్ బాటిల్ ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకుని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పట్టణంలోని ప్రజలు కోరుకుంటున్నారు.



**ఫుడ్ ఇన్స్పెక్టర్‌ను వివరణ కోరగా....** ఈ విషయమై ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రణీత్‌ను వివరణ కోరగా సాధ్యమైనంత వరకు నమూనాలు సేకరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. వాటర్ ప్యాకెట్స్‌కి గాని వాటర్ బాటిల్స్ గాని ఎటువంటి అనుమతులు లేవని అటువంటి వాటిపై దాడుల నిర్వహిస్తామని తెలిపారు.

అంతేగాక పలు హెూటల్లలో నమూనాల సేకరించి, ఫలితాలు వచ్చిన వెంటనే కేసులను నమోదు చేసి బాధ్యులను కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. అనుమతులు లేకుండా ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆకు రౌడీలను ఎంతో మందిని టీడీపీ చూసింది

## పిన్నెల్లి సోదరుల విధ్వంసాన్ని బయటకు తీస్తాం

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 6)**

తెలుగుదేశం పార్టీ వైసీపీలో ఉన్న ఆకు రౌడీలను ఎంతోమందిని చూసిందని ఆకు రౌడీలతో మాచర్ల నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించిన పిన్నెల్లి సోదరుల అరాచకాలను బయటకు తీస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం కారంపూడి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో అరాచకాలు సృష్టించి ఆస్తులు రాపించుకున్నారో వారందరిపై చర్యలు తప్పవు అని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల రోజు ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గడచిన ఆరు నెలలుగా ఎంతో సంయమనంతో వ్యవహరిస్తూ ఉంటే సోషల్ మీడియాలో కొందరు అసత్య ఆరోపణలు చేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చిరుమామిళ్ల శ్రీకాంత్ అనే వ్యక్తిని పార్టీలో చేర్చుకోలేదని రొంపిచర్ల కు చెందిన వ్యక్తి ఉద్యోగాల పేరుతో మోసం చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని కలిసి వినతి పత్రం అందించిన భీమవరం ఎమ్మార్పీఎస్ నాయకులు

### ఆలూరి రమేష్, డొక్కా రాజేష్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 6)**

మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆలూరి రమేష్ , డొక్కా రాజేష్ సోమవారం రోజున ఒంగోలు కి వచ్చిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని కలిసి మేము ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్నాము. అన్ని రంగాల్లో ఎస్సీ వర్గీకరణలను అమలు చేయాలి, ఎస్సీ మాదిగలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

# కేంద్ర మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**

ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్లో గృహ,పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశంలో భాగంగా గృహ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖా, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖా, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖా ప్రతినిధులతో, నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ కార్పొరేషన్ , హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ యొక్క ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొని పలు విషయాలపై చర్చించారు.

# పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని కలిసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసంలో పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.





# ఎయిడ్స్ పైన అప్రమత్తత కలిగి ఉందాం

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఏరువ వెంకట్రామిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 6)

అజల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అజల్స్ సంజీవిని ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటలకి పెద్దారవీడు మండలం ఏనుగులు దిన్నేపాడు లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమము, ఎస్ఏ రైటింగ్, క్విజ్ ప్రోగ్రాం, ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ ,రీడింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా రిటైర్డ్ హెడ్మాస్టర్ ఏరువ వెంకట్రామిరెడ్డి ఎయిడ్స్ యొక్క పూర్తి సమాచారాన్ని విద్యార్థులకు వివరించటం జరిగింది. అనంతరం ఎస్ఏ రైటింగ్ నిర్వహించి, పిల్లలకు మరింత అవగాహన కలిగించే విధంగా క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అలాగే రీడింగ్ మెటీరియల్ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఆది మూలపు కొండల రావు, గజ్జలకొండ, పేరు చెప్పనటువంటి మరికొందరు దాతలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అజల్స్ సిబ్బందితో పాటు హాస్టల్ సిబ్బంది వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డితో మంత్రి ఆనం భేటీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)

నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నెల్లూరు విచ్చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో వారి క్యాబినెట్లో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ప్రత్యేక అనుబంధం వారితో ఉందని మంత్రి ఆనం అన్నారు. గోదావరి, కృష్ణా జలాల పంపకం, సాగునీటి విషయాల పై ఇరువురం ప్రత్యేకంగా చర్చించామన్నారు. నెల్లూరుకు వచ్చినప్పుడు వారిని గౌరవపూర్వకంగా కలవడం నా బాధ్యతగా భావిస్తున్నానని, వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఆర్టిఐ విభాగం

## అడ్వైజర్‌గా తిప్పన బోయిన మల్లికార్జున





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 6)

ప్రజా సంకల్ప వేదిక గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం పరిధిలో ఆర్టిఐ విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా మార్కాపురం టౌన్ లోని శివాజీ నగర్ నాలుగో లైన్ లో నివసిస్తున్న తిప్పనబోయిన మల్లికార్జున ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి అడ్వకేట్ ప్రకటించారు సోమవారం మదిరే రంగసాయి రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్ర కమిటీలో పలు కీలక పదవులు ప్రచురించారు ఇందులో భాగంగా రాష్ట్ర ఆర్టిఐ విభాగం లో రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్‌గా ప్రకటించారు. ఈ క్రమంలో తిప్పన బోయిన మల్లికార్జునను నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై ,అవినీతికి పాల్పడుతున్న అధికారుల పై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్‌గా నియమితులైన తిప్పన బోయిన మల్లికార్జున మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకముతో అప్పగించి రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగసాయిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# ఇస్తిమాకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## ఇస్తిమా జరుగు ప్రదేశం వద్ద భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

నిజాముద్దీన్ తబ్లీగ్ ఇస్తిమా ఈ నెల 9,10,11 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ప్రదేశంలోని అక్కడి భద్రత , బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలిపారు. ఇస్తిమా ఏర్పాట్లపై నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇస్తిమా జరిగే చుట్టూ పరిసరాలు, ప్రవేశ మార్గములు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి, భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రాంతాల నుంచి ఇస్తిమాకు ముస్లింలు భారీగా తరలి రానున్న నేపథ్యంలో ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా రూట్ల వెంట వచ్చే వాహనాలను ఎక్కడికక్కడే పార్కింగ్ చేసుకునే విధంగా మరియు సూచిక బోర్డులు, లైటింగ్, బారికేట్లు ఏర్పాట్లు చేసుకోవాలని, వాహనా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి ఇస్తిమా కార్యక్రమానికి సుమారు లక్ష మంది ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవటం , కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఇస్తిమా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యధిక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్ఐలు, ఇస్తిమా కమిటీ సభ్యులు సయ్యద్ హమీద్, షేక్ జిలానీ,షేక్ కపిల్ బాషా మరియు తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి సారించండి

**– అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ – ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

దివ్యాంగుల ట్రై సైకిళ్ల తయారీని ప్రారంభించాలి

దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం పరిధిలో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని తిరిగి పునరుద్ధరించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి ఆధ్వర్యంలో వికలాంగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నెల్లూరులో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారం నుంచి ట్రైసైకిళ్లు తయారుచేసి జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోని వికలాంగులకు అందించేవారని, గత కొంతకాలంగా ఇక్కడ తయారీని నిలుపుదల చేసినట్లు చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులు తమను చులకన భావంతో చూస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా ఇక్కడ సైకిళ్లను తయారు చేయడం లేదని, వెంటనే ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి వికలాంగులకు సహాయం చేయాలని కోరారు. బదిరులు జిల్లా కలెక్టర్‌ను కలసి పుష్ప గుచ్ఛాం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 247 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్‌శాఖకు సంబంధించి 21, సర్వేకు 17, పంచాయతీరాజ్‌శాఖకు 14, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజ కుమారి, వేణుగోపాల్, ఎస్‌సి, బిసి, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు శోభారాణి, వెంకట లక్ష్మమ్మ, పరిమళ, డిటిసి చందర్, డిఇఓ బాలాజీరావు, పిడి డ్వామా గంగా భవాని, డీఎంహెచ్‌వో సుజాత, డీసీవో గుర్రప్ప, ఎలక్ట్రికల్, ఆర్‌అండ్‌బీ, పంచాయత్ రాజ్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 14వ డివిజన్‌లో ప్యాచ్ వర్క్‌లు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)



పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు 14వ డివిజన్‌లో ప్యాచ్ వర్క్‌లను టెంకాయ కొట్టి 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి ప్రారంభించారు. పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెలరోజుల క్రితం ఎమినిటీ సెక్రటరీ వాణిశ్రీ , ప్లానింగ్ సెక్రటరీ సుమంత్‌తో కలిసి డివిజన్‌లో పర్యటించి, దాదాపు 32 ప్యాచ్ వర్క్‌లను గుర్తించారు. మంత్రి నారాయణ అధికారులతో అంచనా వేయించారు. వెంటనే పనులు ప్రారంభించమని అధికారులను ఆదేశించారు. ఐదు లక్షల 89 వేల రూపాయలతో ప్యాచ్ వర్క్‌లను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నన్ను కార్పొరేటర్ గా 1918 ఓట్ల భారీ మెజార్టీతో, డివిజన్ ప్రజలు గెలిపించారు. వారి రుణం తీర్చు కోవడానికి డివిజన్లో తిరుగుతూ, ప్రతినిత్యం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మన మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తున్నామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

## టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పాటిబండ్ల రాజశేఖర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీ ఎన్ ఎస్ ఎఫ్) ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి పాటి బండ్ల రాజశేఖర్ ఒంగోలులోని ప్రకాశం భవనం స్పందనాహాలు లో వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో మాదిగ జాతి ప్రజలు రిజర్వేషన్లను అనుభవించడంలో వెనుకబడ్డారని గత 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మాదిగలకు న్యాయం చేకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు దానిలో భాగంగా ఒంగోలు లో ఏకసభ్య కమిషన్ కలిసి రాజశేఖర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య సంక్షేమ ఆర్థిక రంగాలలో మాదిగలు వెనుకబడి ఉన్న మాట నిజమేనని దీనిని ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ గుర్తించలేదని టిడిపి మాత్రమే గుర్తించి వర్గీకరణ జిల్లాల వారీగా చేస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చిన మాట నిజం చేస్తుందన్నారు.

# మాలలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ కలసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజీ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలంతా ఉమ్మడిగా రిజర్వేషన్లు అనుభవించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరిచారని, కులవృత్తి లేని మాలలకు రాష్ట్ర ప్రభుత్వం అదుకొని న్యాయం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ డిమాండ్ చేశారు. కమిషన్ కలసిన వారిలో రాష్ట్ర నాయకులు నల్లపు,జలరావు, కాకుమాను,శివరావు, దాసరి, శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వద్దు

## ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ మిశ్రాకు వినతి పత్రం సమర్పించిన మాల మహాసేనలు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 6)

మండలంలో సోమవారం ఎస్సి వర్గీకరణ పై ఏర్పాటు చేసిన వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని కలవటానికి పది తుఫాన్ వాహనాలలో బయలుదేరిన త్రిపురాంతకం పట్టణ అంబేద్కర్ కాలనీ మాల మహానాడు నాయకులు, అంబేద్కర్ యూత్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూలు కులాల వర్గీకరణపై చైర్మన్ రాజీవ్ మిశ్రా అభిప్రాయ సేకరణ కోసం సోమవారం ప్రకాశం జిల్లా అంబేద్కర్ భవనంకు విచ్చేసిన ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి యస్సిలను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయవద్దు అని, దీని ద్వారా మాలలు అధికంగా నష్ట పోతారని, చదువుకొని నిరుద్యోగులుగా అనేకమంది మాలలు ఉన్నారని, కుల వృత్తి లేక కేవలం చదువే నమ్ముకుని వున్న మాలలకు వర్గీకరణ వల్ల నష్టం వాటిల్లుతుందని, ఎట్టి పరిస్థితిలో వర్గీకరణ చేయరాదని, వర్గీకరణ వల్ల కలిగే నష్టాలను పొందుపరచి ఇరవై మూడు పేజీల వినతి పత్రం జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు అందజేసి వారి స్థితి గతులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిడి శాఖా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# హామీల అమలు గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్, వైకాపాకు లేదు



## బొల్లాపల్లిలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రజా దర్బార్‌కు విశేష స్పందన



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 6)

రాష్ట్రంలో మేనిఫెస్టోలు, హామీల అమలుపై మాట్లాడే నైతిక అర్హత జగన్, వైకాపాకు లేదని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. హామీలు ఇవ్వాలన్న అమలు చేయాలన్న అది సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వానికే చెల్లుతుందని స్పష్టం చేశారాయన. మొన్నటి ఎన్నికల్లో కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని అమల్లోకి వచ్చాయని, చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తొలిరోజే రూ.3 వేలు ఉన్న పింఛను రూ. 4వేలు చేసిన చరిత్ర తమదన్నారు. జగన్‌లా 250 చొప్పున పెంచుకుంటూ 4ఏళ్లు సాగదీయలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షలమందికి పింఛన్లు ఠంఛనుగా పింఛను అందిస్తామని గర్వంగా చెప్పగలమన్నారు. బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ వినతులు స్వీకరించి భరోసా కల్పించారు. వివిధ సమస్యలపై 236 మంది అర్జీలు అందచేయగా ఆయన వాటిని ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అర్జీలు తిరిగి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, చెత్తపన్ను రద్దు వంటివన్నీ అమలయ్యాయా లేదా అని ప్రశ్నించారు. ఈ జూన్ లోపే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్తే అంతమందికి రూ.15 వేల చొప్పున తల్లికి వందనం అంది తీరుతుందని తెలిపారు. అలానే ఏప్రిల్ 1 నుంచి కోటి 43 లక్షల పేద కుటుంబాలకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని అమలుచేయబోతున్నామని తెలిపారు. పోలవరం నిర్వాసితులపై ఇప్పుడు మాట్లాడుతున్న జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏం చేశారని నిలదీశారు. చంద్రబాబు సీఎం అయిన 6 నెలల్లో పోలవరం నిర్వాసితులకు దాదాపు 1000 కోట్లు పరిహారం వారి ఖాతాల్లో జమ చేశారని, నిర్వాసితుల్లో ఒక్కొక్క కుటుంబానికి అర్హతలను బట్టి 10 లక్షల నుంచి 40 లక్షల వరకు పరిహారం అందించి ఆదుకున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలు కట్టిస్తామని, ఏడాదికి 5 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారని, కనీసం ఊరికి 25 ఇళ్లు కట్టించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎక్కడైనా ఒక్క రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు.

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని, ఒక్కరికి కూడా రాయితీపై రుణాలు ఇవ్వలేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డికి తెదేపా, ఎన్డీఏ ప్రభుత్వ మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అని ప్రశ్నించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, గ్రామసీమల అభివృద్ధికి రూ.4,600 కోట్లు ఇచ్చారని, ఆనాడు జగన్ పాలనలో స్థానిక సంస్థల నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైద్య రంగంలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)

ఈ నెల 6న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు ని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జామునని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి ప్రకాశం జిల్లాలను వైద్య ఆరోగ్యరంగములో ప్రథమ స్థానములో నిలువుటకు, పేద,బడుగు బలహీన వర్గాలకు సకాలములో వైద్య సేవలు అందించుటకు ప్రిన్సిపాల్, సూపరింటిండెంట్ సహాయ, సహకారాలు ఎల్లవేళల అందించాలని కోరారు. వారు స్పందిస్తూ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారికి తనవంతు సహాయ, సహకారాలు అందిసామని, జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ సహాయ సహకారాలతో సమిష్టి కృషితో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు అందరు కృషి చేస్తామని తెలిపారు.

## పదవులు శాశ్వతం కాదు, ప్రజాసేవే ముఖ్యం

### మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)



భారతీయ జనతా పార్టీ ,నెల్లూరు జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని, ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి, రెండు రెవెన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేనూ ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు.తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు.”జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం 'మాజీ' అనేది మాత్రమే శాశ్వతం” అని చమత్కరించారు.తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శీపరెడ్డి వంశీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు , వాకాటి నారాయణరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్ ,ఆంజనేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు యరాబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, ఇండ్ల రాఘవేంద్ర , మండ్ల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శిలు పరుశురాం , దాసరి ప్రసాద్ ,చిలకా ప్రవీణ్, గుత్తా అశోక్ నాయుడు, ప్రసాద్, పొట్లూరు శ్రీనివాసులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, మల్లీ రవి ,పద్మ, చిలకల ప్రవీణ్ రెడ్డి, రాములు, ధనుష్, పిడుగు లోకేష్, ముని, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీలను వర్గీకరించాలి సుప్రీం కోర్టు ఆర్డర్ పాటించాలి

### ఎంఆర్పీఎస్ నేత భాస్కర్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 6)

ఎస్సీలను వర్గీకరించాలని సుప్రీం కోర్ట్ ఆర్డర్ పాటించాలని మాదిగ రాజ్యాంగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం భాస్కర్ మాదిగ అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సోమవారం కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్, షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ ఆంధ్రప్రదేశ్ వారైన రాజీవ్ రంజన్ మిశ్రా ని కలిసి వినతి పత్రంసమర్పించారు. షెడ్యూల్డ్ కులాలను - ఉప కులాలుగా వర్గీకరించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్ కులాలలో దాదాపు 59 కులాలు ఉన్నాయి మా ఈ కులాల మధ్య ఏకరూపత లేదు. మా కులాల మధ్య విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు వేరువేరుగా ఉన్నాయి. వివాహ సంబంధ విషయాల్లో కూడా మా మధ్య ఇచ్చిపుచ్చుకోవడం అసలు ఉండదు. రాజ్యాంగం ప్రకారం 15% ఉన్న రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలోని అన్ని కులాలకు వారి జనాభా దామాషా మేరకు సమాన పంపిణీ జరగాలి. కానీ అలా జరగడం లేదు. ఉమ్మడి రిజర్వేషన్ వలన ఎస్సీలోని కేవలం ఒక మాల సామాజిక వర్గం మాత్రమే వారి జనాభాకు మించి అధిక ప్రయోజనాలను పొందింది. చాలా కాలంగా మాదిగల కులవృత్తి డప్పు కొట్టడం, చెప్పులు కొట్టుట, వివక్షత, అస్పృశ్యత, అంటరానితనం, నిరక్షరాస్యత, వెనకబాటుతనం కారణంగా సమాజం చేత వెలివేయబడి ఊరికి దూరంగా జీవిస్తున్న కులం మా మాదిగ కులం అని రిజర్వేషన్ ఫలాలను పొందడంలో మిగతా 58 కులాలు పూర్తిగా వెనుకబడిపోయాయి. మాదిగలకు తీవ్ర అన్యాయమే జరిగింది. ఇందుకు సాక్ష్యంగా ఎస్సీలోని కులాల మధ్య అంతరాలను1965 లోనే లోకూరు కమిషన్ ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. 1997లో రామచంద్ర రాజు కమిషన్, 2008లో ఉషా మెహ్రూ కమిషన్ నే కాక దేశంలోని కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాలలోఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కమిషన్లు తమ నివేదికలను అందజేశాయి. ఎస్సీలోని 59 కులాలలో ఒక మాల సామాజిక వర్గం తప్ప మిగతా 58 కులాలు ఎస్సీ వర్గీకరణ జరగాలని కోరుకుంటున్నాయి. వినతి పత్రం ద్వారా తెలిపినట్లు మాదిగ రాజ్యాంగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

## నేడు అల్లూరిపేటలో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం అల్లూరిపేటలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి జాతర కార్యక్రమానికి మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. విఘ్నేశ్వర పూజ బంగారు ఆభరణాలతో అమ్మవారి దర్శనం, సద్ది నివేదన పూజా కార్యక్రమాలు జరుగుతాయని మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాత్రికి అమ్మవారికి విశేష పుష్పాలంకరణ, మంగళ వాయిద్యాలు బాణాసంచా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై తమ ముక్కుబడులను తీర్చుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## చెరువులో ఆక్రమణల తొలగింపు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 6)

మార్కాపురం మండలం రాయవరం చెరువులో ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగిస్తున్నారు. కొన్నేళ్లుగా రాయవరానికి చెందిన పలువురు చెరువు స్థలాన్ని ఆక్రమించి ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆక్రమణపై కొందరు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇటీవల వారికి నోటీసులు అందజేశారు. అయినా తొలగించకపోవడంతో సోమవారం ఉదయం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహసిల్దార్ చిరంజీవి దగ్గరుండి ఆక్రమణలు తొలగించారు.

## సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రికెట్ పోటీలు ఏర్పాటు

క్రికెట్ పోటీలను ప్రారంభించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు)







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 6)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముల్లా బాజీ మిత్రుబృందం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సోమవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత టీడీపీ నాయకులు అందరూ కలిసి కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ముల్లా రబ్బాని, ఎండి గౌస్, ముల్లా బాజీ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో మూగబోయిన బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)

కావలిలో వరుసగా బిఎస్ఎన్ఎల్ సేవలు అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు కార్యాలయానికి క్యూ కడుతున్నారు. ఫోను సిగ్నల్ అందక వినియోగదారులు అగచాట్లు వర్ణాతీతం. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసుకునే క్రమంలో ఇబ్బందులకు గురవుతున్నట్లు పలువురు వినియోగదారులు వాపోయారు. దీంతోపాటు ఇంటర్నెట్ సేవలు కూడా అంతా మాత్రం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు సోమవారం గురయ్యారు.




# ప్రతిరోజూ లక్ష ఉపాధిహామీ పనిదినాలు లక్ష్యంగా పనిచేయండి



## మంజూరైన ప్రతి సిమెంటు రోడ్డు వేగంగా పూర్తి కావాలి
## ఎస్టిలకు ఆధార్‌కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యత
## మార్చిలోగా గృహనిర్మాణాల పూర్తికి చర్యలు
## పిఎం సూర్యఘర్ యోజనపై అవగాహన కల్పించండి
## వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)**

ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్ల గ్రౌండింగ్, ఎంఎస్‌ఎంఈ సర్వే, ఎస్టీలకు ఆధార్‌కార్డుల జారీ, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదలైన అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిసి రోడ్లు, కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలలో చేపట్టిన మంచినీటి వసతి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మార్చిలోగా 10369 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. హౌసింగ్ లేఅవుట్లలో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. సిమెంటు, ఇసుకకు




ఎటువంటి ఇబ్బంది లేదని, బిల్లులు కూడా సకాలంలో మంజూరవుతున్నాయని చెప్పారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి రోడ్లను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే సిమెంటురోడ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినా కూడా ఇంకా మొదలుపెట్టని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రోడ్డు నిర్మాణం కూడా మొదల్కె పనులు వేగంగా జరగాలని ఆదేశించారు. ఆధార్ కార్డులు లేక ఎటువంటి ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్న ఎస్‌టిల పట్ల మానవతాదృక్పథంతో వ్యవహరించాలని, వారికి ఆధార్ కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యతగా భావించాలని కలెక్టర్ అన్నారు. నాన్ అవైలబులిటీ, ఎల్ఆర్‌బిడి సర్టిఫికెట్లు ఇచ్చి బర్త్ సర్టిఫికెటు మంజూరు చేయాలన్నారు. బర్త్ సర్టిఫికెట్ ఆధారంగా వెంటనే ఎస్‌టిలకు ఆధార్‌కార్డులను ఇప్పించేందుకు ఆర్డీవోలు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజూ ఒక్కొక్క సెక్షన్ పరిధిలో 5 దరఖాస్తులు చేయించాలన్నారు. రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్, సబ్సిడీ మొదల్కెన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో హౌస్ హెూల్డ్ సర్వే, ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. హౌస్‌హెూల్డ్‌లో మిస్సయిన సుమారు 40వేల మంది విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సమీప సచివాలయ సిబ్బంది సహకారంతో మ్యాపింగ్ చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, హౌసింగ్, డ్వామా, డిఆర్‌డిఎ పిడి లు వేణుగోపాల్ , గంగా భవాని, నాగరాజకుమారి, విద్యుత్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్‌ఈలు విజయన్, వెంకట రమణ, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఏడుగురు అరెస్ట్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)**

నెల్లూరు జిల్లా అల్లూరు మండలం నార్త్ మోపూరులో జనవరి మూడో తేదీన జరిగిన ఘర్షణలో కార్తీక్ మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. కేసు నమోదు చేసిన పోలీసులు ఘర్షణకు కారణమైన ఎనిమిది మంది యువకులపై హత్య కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. వీరిని రిమాండ్‌కు పంపించినట్లు కావలి డిఎస్పీ సోమవారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 6)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని తీగల గొందిలో అన్న క్యాంటీన్ వద్ద మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మరియు సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం బాగుంటేనే ప్రజలంతా క్షేమంగా ఉంటారన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహద పడే మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చెట్లు లేకపోతే మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుందన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు లభించాలన్నా, వాతావరణంలో సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కులవాలన్నా వృక్ష సంపదను పెంపొందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాణిక్యరావు కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వస్తువులతో భోగిమంటలు వేద్దాం

### పర్యావరణాన్ని కాపాడుదాం
### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)**

సర్వశుభాల కోసం భోగి మంటలు వేయడం మన సంప్రదాయం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, బ్లాక్ బోర్డు మిత్రమండలి ప్రతినిధులు రూపొందించిన ప్రచార పత్రాలను సోమిరెడ్డి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తాటి ఆకుతో పాటు పిడకలు, చాటలు, గంపలు, చీపుర్లు, మంచాలు లాంటి పాత వస్తువులనే భోగి మంటల్లో వేయాలన్నారు. టైర్లు, ట్యూబులతో పాటు ప్లాస్టిక్ తో చేసిన చీపుర్లు, చాటలు, గంపలు, రబ్బరు, చర్మంతో చేసిన చెప్పులు, టెర్లిన్ సిల్క్ వస్త్రాలు భోగి మంటల్లో వేస్తే గాలి, నీరు, నేల ప్రమాదభరిత కాలుష్యంలో చిక్కుకుంటాయన్నారు. ఆ కాలుష్యం కారణంగా టీబీ, చర్మ వ్యాధులు, నేత్ర సంబంధిత సమస్యలతో పాటు ప్రాణాంతక కేన్సర్ సోకే ప్రమాదముందన్నారు. చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆ కాలుష్యం అత్యంత ప్రమాదకరమన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాఖవరపు వేణుగోపాల్, డాక్టర్ కె.శ్యాం ప్రసాద్ శశాంక్, నరసాపురం ప్రసాద్, కోలా రవీంద్రబాబు, గోరంట్ల శేషయ్య, షేక్ మహమ్మద్ గౌస్, కె.రామరాఘవయ్య, షేక్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పెన్షన్ల ఏరివేతకు రంగం సిద్ధం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 6)**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నకిలీ పెన్షన్ల ఏ ఏరువేతకు రంగం సిద్ధమైంది. జిల్లాలో దాదాపు మూడు లక్షల మంది పెన్షన్లు పొందుతున్నారు. వారిలో చాలావరకు బోగస్ అనే ఆరోపణలు వస్తున్నాయి ఈ నేపథ్యంలో సోమవారం నుండి ప్రభుత్వం కచ్చితంగా లెక్క తేల్చ నుంది. పట్టణంలోని రేబాల దసిది రామిరెడ్డి వైద్యశాల నుంచి తీసుకుని వచ్చిన సర్టిఫికెట్ ప్రకారం పెన్షన్లు అందజేయన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# 10న ఒంగోలు కలెక్టరేట్ వద్ద మహా ధర్నా

### జయప్రదం చేయాలని
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**

ఒంగోలు నగరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 10వ తేదిన సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న మహాధర్నాలో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యంయల్ నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని పలుప్రాంతాల పెద్దలతో మాట్లాడుతూ గత ప్రభుత్వంప్రజల సంక్షేమం పక్కన పెట్టికార్పొరేట్ కంపెనీ లకు రాయితీ లు పేదలకు నెత్తిన భారాలు మోపి,రకరకాల పద్ధతులతో ప్రజలను ఇబ్బందులు పెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను రాష్ట్రంలో అమలు చేశారని వివరించారు.గత పాలకులు ప్రజల అభివృద్ధి నిమరచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.అందుకే రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చినాక ఒక మాట్లాడుతుంది. ప్రజలపై భారలు మోపే పనిలో భాగం గా కరెంట్ బిల్లులు పెంచింది. దళిత. గిరిజన కాలనీ లకు 300యూనిట్ ల వరకు ఫ్రీ కరెంట్ ఎత్తి వేసినది, పిల్లలు చదువు లకు ప్రైవేట్ స్కూల్సలలో ఫీజులు కట్టలేక. అద్దె ఇండ్లకు బాడుగలు కట్టలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజకీయ నాయకులు వారి వారి విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. వేల మందికి సొంత ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అధ్వర్యంలో అర్హులైన అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఈ పాటికే గత ప్రభుత్వం ఇచ్చిన 22వేల పట్టాలకి పొజీషన్ చూపాలని, 42డివిజన్ గుజ్జుల సరళాదేవి నగర్, 2వ డివిజన్ కార్మిక నగర్ వాసులకు పట్టాలు ఇవ్వాలని, ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద జనవరి 10తేదీ జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, బేవరీస్ ముఠా రాష్ట్ర నాయకులు, లోకేష్ ఒంగోలు యూనియన్ నాయకులు పి విశ్వనాద్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే

### తక్షణమేవర్గీకరణ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి
### రాష్ట్ర ఏక సభ్య కమిషన్ కు వినతి పత్రం అందజేత
### కొమ్ము సుజన్ మాదిగ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 6)**



ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ డాక్టర్ రాజీవ్ రంజన్ మిశ్రాకి, సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో స్పందన హాలులో జరిగే కమిషన్ ఎదుట,రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర కమిషన్ ను కలవడం జరిగింది. తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాలలో మాలలకు, మాదిగలకు ఎటువంటి వివాహ పొత్తులు లేవని, అదేవిధంగా వారి సమూహం మా సమూహాలు వేరుగా ఉంటాయని, ఐక్యతగా ఉన్నామని చెప్పే మాటలన్నీ అబద్ధాలని తేల్చి చెప్పారు. ప్రకాశం జిల్లాలో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారని, నిష్పక్షపాతంగా సర్వే ద్వారా గుర్తించి 30 ఏళ్లుగా వర్గీకరణ కొరకు పోరాటం చేస్తున్న, మాదిగలకు న్యాయం జరిగేలాచర్యలు చేపట్టాలనీ కోరారు. దీంతోపాటుగా ప్రతి జిల్లాలో మాదిగ సంక్షేమ భవనాలు నిర్మించాలని, కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుజన్ మాదిగతో పాటుగా, సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ళ జయరాజ్, డొక్కా శ్రీనివాసరావు, కొలకలూరి బాలాజీ, నరేష్, మంద సుధాకర్, పాటిబండ్ల రాజశేఖర్, బండారు సురేష్, ఏసొబు, శేఖర్, కుక్కమళ్ల ఐజాక్, కాకర్లమూడి ఏలియాజర్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు మండలంలో ప్రతి ఒక్కరికి అందాలి

### మండల అధ్యక్షుడు పువ్వాడి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 6)**

మండలంలో నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని పామూరు మండలం టిడిపి అధ్యక్షుడు పువ్వాడ వెంకటేశ్వర్లు ఎంపీడీవో సురేష్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శ్రీను ,టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధకశాఖ

### రాష్ట్ర అధ్యక్షులుగా గొలమారి శివారెడ్డి నియామకం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 6)**

ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాదిరెడ్డి రంగసామిరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. మార్కాపురం మండలం మార్కాపురం పట్టణానికి చెందిన గొలమారి శివారెడ్డిని ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ రాష్ట్ర అధ్యక్షులుగా ఆదివారం ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజాసంకల్ప వేదిక ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక స్టేట్ రంగాసాయిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా గోలమారి శివారెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ స్టేట్ అధ్యక్షులుగా నియమించిన స్టేట్ ప్రెసిడెంట్ రంగసాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా తమ మీద నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు శాయశక్తువులవరకు బలోపేతం చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు ప్రజా సంకల్ప వేదికలో అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. తమకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com